వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 203 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 203 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-



## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ,
ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

-మిగతా 3 లో



## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

హైదరాబా
కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో

-మిగతా 3 లో




పాఠకులకు..
శ్రేయోభిలాషులకు..
ప్రకటనకర్తలకు..
సంక్రాంతి శుభాకాంక్షలు

## సెలవు

నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున బుధవారం , గురువారం పత్రికా వెలువడదు..
పునర్దర్శనం శుక్రవారం



# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం



- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

ఖమ్మం,
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా

-మిగతా 3 లో




## జపాన్‌లో మరోమారు భూకంపం

### సునామీ హెచ్చరికలు జారీ

టోక్యో,
జపాన్‌లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటల సమయంలో దేశ నైరుతి ప్రాంతంలో 6.9 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు దేశ వాతావరణ ఏజెన్సీ తెలిపింది. క్యుషు ద్వీపంలోని మియాజాకి ప్రాంతంలో 37 కిలోమీటర్ల లోతులో భూకంప

-మిగతా 3 లో



## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి

ఖమ్మం,
:తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు

-మిగతా 3 లో

# ప్రారంభమైన మహాకుంభమేళా

### తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు

- లక్షలాదిగా తరలివచ్చిన నాగ సాధువులు..
- ప్రత్యేక ఆకర్షణీయంగా మహిళా నాగ సాధువులు
- 40 కోట్ల మంది వస్తారని అంచనా...
- ఈ కుంభమేళా చూడటం అదృష్టంగా భావిస్తున్న జనం



ప్రయాగ్‌రాజ్,
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

-మిగతా 3 లో




## వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

### -నామినేషన్ వేసిన సీఎం అతిషి

న్యూఢిల్లీ,
దేశ రాజధాని దిల్లీలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. కల్కాజీ నియోజకవర్గం నుండి ఆమె

-మిగతా 3 లో



## అనుమతులతో లెక్కలేదు

### బరులు ఏర్పాటు యథాతథం
### గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలకు రెడీ

భీమవరం,
సంక్రాంతి కోడి పందాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా బరులు రెడీ అయ్యాయి. పందాల నిర్వాహకులు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా పందాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వందకుపైగా కీలక బరులు ప్రారంభించడానికి సర్వం

-మిగతా 3 లో

# భర్తను చంపిన ఇద్దరు భార్యలు



**సూర్యాపేట, ప్రజా స్వేచ్ఛ**

భర్తను ఇద్దరు భార్యలు కలిసి ఘోరంగా హత్య చేసిన సంఘటన చివ్వెంల మండలం గుర్రంతండాలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుర్రంతండాకు చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఇక భర్తపై కక్ష పెంచుకున్న భార్యలు.. అతన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. దీంతో గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం అర్ధారత్రి రోకలి బండతో కొట్టిచంపారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భర్తను చంపిన ఇద్దరు భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారత్‌లో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు




న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ

భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

**ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు నమోదు**



**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**

హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసున్ను ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

# యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా

**దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం**



**ప్రయాగ్‌రాజ్,ప్రజా స్వేచ్ఛ**

ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా , యమునా, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా 2019లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

**-భారత హైకమిషనర్‌తో బంగ్లావిదేశాంగ కార్యదర్శి భేటీ**



**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**


సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్‌ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్‌ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది. బిఎస్‌ఎఫ్ చాలా కాలంగా ఈ పని చేస్తోంది. దీనిపై బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని మరియు భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దులో ఐదు చోట్ల ముళ్ల తీగలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందని బంగ్లాదేశ్ తెలిపింది. సరిహద్దులో భారతదేశం కంచె వేయడం అనధికారికం. ఇలాంటి కార్యకలాపాలు ద్వైపాక్షిక సంబంధాలకు హాని కలిగిస్తాయని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిం ఉద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి ముందు బంగ్లాదేశ్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించినట్లు వార్తలు వచ్చాయి. కానీ తరువాత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత గురించి చర్చించడానికి అతన్ని పిలిచారని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శిని కలిసిన తర్వాత, భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. నేను విదేశాంగ కార్యదర్శిని కలిశాను. సరిహద్దు నేరాలను రహితంగా చేయడం, నేరస్థుల కదలికలను ఆపడం, మానవ అక్రమ రవాణా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై చర్చించాను.సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటుకు సంబంధించి మా మధ్య పరస్పర ఒప్పందం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో బీఎస్‌ఎఫ్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ఒప్పందం అమలు అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంతలో బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. భారత అధికారులు ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇది ఉమ్మడి సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలను పెంచుతుంది. సరిహద్దులో శాంతి, సామరస్యాన్ని కాపాడుకునే విధంగా సరిహద్దు సమస్యను పరిష్కరించాలి.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఇచ్చిమొచ్చినట్లు క్రియేట్

**-ప్రముఖుల ఫొటోలను మార్ఫింగ్**

**-తాజాగా జాన్వీకపూర్, హర్దిక్‌పాండ్యా క్లోజ్‌గా ఉన్నట్లు వైరల్**

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాయంతో కొందరు ఇచ్చిమొచ్చినట్లుగా ప్రముఖుల ఫొటోలను మార్ఫింగ్ చేసి నెట్టింట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో దానిని చూసిన నెటిజన్లు అది నిజమోనని ఆరా తీయడం మొదలు పెడుతున్నారు. ఇది ఈ మధ్యకాలంలో బాగా పెరిగింది. ఇందుకు ప్రధాన కారణంగా ఎఐ ఆర్టిఫిషియల్ ఇంకా మరింత అభివృద్ధి చెందటమే కారణంగా.ఈ నేపథ్యంలో క్రికెటర్ హార్దిక్ పాండ్యా, స్టార్ నటి జాన్వీ కపూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు హార్దిక్ జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది. కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన దృష్టిమొత్తం కెరీర్‌పైనే పెట్టాడు. ఇక జాన్వీ కపూర్ వరుస బాలీవుడ్ ప్రాజెక్టులతోపాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా మారిపోయింది.

# గత ఏడాదిలో హతమైన ఉగ్రవాదుల్లో పాకిస్తానీయులే ఎక్కువ



**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ సోమవారం మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)

నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు.

ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ ఛీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాథ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరధుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాధపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

(మొదటి తరువాయి)

నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ప్రారంభమైన మహాకుంభమేళా

(మొదటి తరువాయి)



సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు. మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# అనుమతులతో లెక్కలేదు

(మొదటి తరువాయి)

సిద్ధమైంది. అయితే ఇప్పటికే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాల బరులు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ అవి ఈ పండుగ సీజన్‌లో ఖచ్చితంగా అమలయ్యే అవకాశాలు లేనట్టు తెలుస్తుంది. పోలీసు యంత్రాంగం కూడా చేతులెత్తేయడంతో పబ్లిక్‌గా బరులు ప్రధాన రహదారుల చెంతనే ఏర్పాటవుతున్నాయి. వీటిని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు సైతం ముందుకు వస్తుండడంతో అధికారులు చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినాల ముసుగులో జూద క్రీడల నిర్వహణకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జోరుగా కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలవ్యాప్తంగా కోడిపందాల నిర్వాహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొబ్బరితోటలు, ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసుకుని అక్కడ ట్రాక్టర్లుతో చదును పనులు చేయిస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు వాటి చెంతనే గుండాటలు ఆడుకునేందుకు రూ.లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరిగిపోతున్నాయని చెబుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. గతం కంటే భిన్నంగా జిల్లా వ్యాప్తంగా భారీగా పందెం బరుల ఏర్పాటుకు కూటమి నేతలతో పాటు వైసీపీ నేతలు కూడా ఎవరికి తగిన తీరిలో వారు బరుల ఏర్పాటులో రంగంలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బరులు నిర్వహిస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల, కాట్రేనికోన మండలం చెయ్యేరు, ముమ్మిడివరం మండలం కొత్తలంకలతో పాటు ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, అమలాపురం మండలంలోని అనేక ప్రాంతాలతో పాటు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో భారీగా పందెం బరులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

# జపాన్‌లో మరోమారు భూకంపం

(మొదటి తరువాయి)

కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే మియాజాకితోపాటు కొచీ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. గతేడాది ఆగస్టులోనూ జపాన్‌లో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. 6.9, 7.1 తీవ్రతతో ఏర్పడిన రెండు శక్తిమంతమైన భూకంపాలు నైరుతి దీవులైన క్యుషు, షికోకులను కుదిపేశాయి. అనేక ప్రాంతాలకు అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గతేడాది జనవరి 1న సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంలో 300 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే.

# వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

(మొదటి తరువాయి)

పోటీకి దిగుతున్న సంగతి తెలిసిందే. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు కల్కాజీ నియోజకవర్గంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అతిషితో పాటు ఆప్ నేత మనీష్ సిసోడియా కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేశానని అన్నారు. కల్కాజీ ప్రజలు తన కుటుంబమని, వారు తనను సోదరిగా, కుమార్తెగా భావిస్తారని అన్నారు. తాను కేవలం ఈ నియోజకవర్గ ప్రతినిధిని మాత్రమే కాదని, వారి జీవితంలో ఓ భాగంగా భావిస్తారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆప్ కట్టుబడి ఉందని అన్నారు. బిజెపి పేదలకు వ్యతిరేకి అని, మురికివాడలకు వ్యతిరేకి అని దుయ్యబట్టారు. అతిషీకి పోటీగా బిజెపి నుండి రమేష్ బిదూరి, కాంగ్రెస్ నుండి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాలు బరిలోకి దిగుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈక్రమంలోనే దిల్లీఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించారు. దీనికి మంచి స్పందన లభించింది. ఒక్క రోజులోనే రూ.19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆతిశీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ క్రౌడ్ ఫండింగ్‌ను ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు రూ.40లక్షలు కావాలని, అంత డబ్బు తన వద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఇందుకోసం ఓ ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. అందులో ఇప్పటివరకు 443 మంది దాతలు రూ.19.26లక్షలు విరాళంగా అందించారు. 70 శాసనసభ స్థానాలున్న దిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. గత రెండు పర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉత్సాహంగా ఉంది.

## సంపాదకీయం

# కలల దేశంగా అమెరికా ఎప్పుడైనా ఉందా?


జాతీయవాదం... దాదాపు 200 ఏళ్లకు పైగా ప్రజలను ఉర్రూతలూగిస్తోంది. అన్ని సందర్భాల్లోనూ దీని ప్రభావం స్పష్టంగా కనపడకపోవచ్చు. సాధారణ ప్రజలు చాలాసార్లు జాతీయవాద ప్రేరణతో వ్యవహరించి ఉండకపోవచ్చు. కానీ కీలక సందర్భాల్లో విపరీతంగా ప్రభావితం చేసిన భావజాలాల్లో జాతీయవాదమే ప్రధానమైంది. జాతీయవాదం కోసం సర్వంధారపోసినవారు అన్ని దేశాల్లోనూ కనపడతారు. ఇదంతా ఒకవైపు కథే! మరోవైపు నుంచి చూస్తే విపరీత జాతీయవాదం సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. అనేక యుద్ధాలకు, దారుణాలకు, వైషమ్యాలకు, విద్వేష ఆలోచనలకు కారణమై కోట్ల మంది జీవితాలను విచ్ఛిన్నం చేసిందీ జాతీయవాదమే! యుద్ధోన్మాదాలను రగిలించిన నాయకులందరూ జాతీయవాదాన్ని స్మరిస్తూనే రక్తపుటేరులను పారించారు. మితిమీరిన జాతీయవాదంతో ఏ దేశంలోనైనా నలిగిపోయేది మైనారిటీలే. చరిత్రను తవ్వితీస్తే కనపడేది ఈ చేదు నిజమే. దేశంలోని మెజారిటీ ప్రజలను... మతపరంగానో, భాషపరంగానో, జాతిపరంగానో (రేస్), ప్రాంతంపరంగానో ప్రధాన సమూహంగా గుర్తించి వారందరికీ ఒకే తరహా ఉమ్మడి ప్రయోజనాలు ఉంటాయని ప్రచారం చేయటమే అతి జాతీయవాదంలో విశేషంగా ఉంటుంది. ప్రధాన సమూహ ప్రజల మధ్య తేడాలనూ, అసమానతలనూ గుర్తించకుండా కృత్రిమ జాతి ఆధిక్య భావాల చుట్టూ ప్రచారాన్ని కేంద్రీకరించి ఉద్రేకపరచటమే జాతీయవాదాల్లో తరచూ కనపడుతుంది. దేశం గొప్పగా భావించే సాంస్కృతిక వారసత్వాన్ని మైనారిటీలు అంగీకరించటం లేదనీ మనం తరచూ వింటూంటాం. సాంస్కృతిక ప్రత్యేకతలను వదులుకోనివారిని సందేహదృష్టితో చూడటం సంకుచిత జాతీయవాదంలో ప్రధానంగా కనపడుతుంది. ప్రజాస్వామ్యానికి అగ్రదేశంగా మనందరమూ భావిస్తున్న అమెరికాలోనూ ఆది నుంచి ఇదే ధోరణి కనపడుతుంది. హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడే వెల్లడవుతోంది. కుల, తెగ మనస్తత్వాల కంటే జాతీయవాదం విశాలమైనదే కావచ్చు. కానీ జాతి, వర్ణ ఆధిక్యంపై జాతీయవాదం ఆధారపడిన చోట అమెరికా అయినా మరో చోటైనా జరిగే దురాగతాలు ఇంచుమించుగా ఒకేరకంగా ఉంటాయి. జాతీయవాదం పేరుతో సంకుచిత్వం పెరిగే కొద్దీ మైనారిటీలకు క్షోభ ఎక్కువవుతుంది. సందర్భాన్ని బట్టి ఈ క్షోభ రూపం ఆధారపడి ఉంటుంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం క్షోభపెడుతోంది. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. 2022%-% 23లో 2,68,923 మంది భారతీయ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా గెలవటంతో ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వారిని అక్కున చేర్చుకుని నివాసయోగ్యాన్ని కలిగించే దేశంగా అమెరికా గురించి ఘనంగా చెప్పుకోవటం అందరమూ వినే ఉంటాం. అమెరికాను వలసదారుల దేశంగా (ఎ నేషన్ ఆఫ్ ఇమ్మిగ్రంట్స్) వర్ణించి బాగా ప్రాచుర్యం కల్పించటంలో ఒకనాడు ఆ దేశాధ్యక్షుడిగా వ్యవహరించిన జాన్.ఎఫ్.కెన్నడి పాత్ర చాలా ఉంది. 'వలసదారుల దేశం' పేరుతో 1958లో కెన్నడి ఒక వ్యాసం రాశారు. దాన్నే తర్వాత పుస్తకంగానూ ప్రచురించారు. 1961లో కెన్నడి అధ్యక్షుడిగా ఎన్నికకావటానికి ఆ పుస్తకం చాలా తోడ్పడింది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పినా అది చాలా సందర్భాల్లో అమలుకాని ఆదర్శంగానే ఉండిపోయింది. అనేక దేశాల నుంచి వచ్చిన వలసదారుల అనుభవాలనూ, చరిత్రలనూ స్పృశిస్తూ జాక్లిన్ బాక్‌హౌస్.. 'ఎ న్యూ హిస్టరీ ఆఫ్ ఇమ్మిగ్రేషన్' పేరుతో రాసిన పుస్తకంలో ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఇచ్చారు. అమెరికా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న తొలినాళ్లలో అంటే 1790లో తీసుకొచ్చిన 'నేచరలైజేషన్ యాక్ట్'లోనే వలసలకు కఠిన పరిమితులు విధించారు. పశ్చిమ యూరపు నుంచి వచ్చిన వారికే పౌరసత్వాన్ని ఇచ్చే వీలు కల్పించారు. అందుకే 1840%-%90 మధ్య వలసదారుల్లో 90 శాతం మంది యూరపు నుంచే వచ్చారు. 1919 వరకూ కూడా ఈ పరిస్థితి అసలు మారలేదు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో వలసలు దాదాపుగా ఆగిపోయాయి. అమెరికాకు ఒకవైపున అట్లాంటిక్, మరోవైపున పసిఫిక్ మహాసముద్రాలు ఉన్నాయి. వీటి మధ్య భూభాగాలను కలుపుతూ రైల్వేలైన్లు వేయటం చాలా సంక్లిష్టమైన పని. అరణ్యాలు, ఉధృతంగా ప్రవహించే నదులు, మహాపర్వతాలతో కూడిన ప్రాంతాల్లో పనిచేయటానికి స్థానిక అమెరికన్లు ముందుకురాలేదు. చివరికి చైనా నుంచి వేలాదిమంది కార్మికులను రప్పించి, అతి తక్కువ వేతనాలతో రైల్వేలైన్లను పూర్తిచేశారు. అప్పటికే శాన్‌ఫ్రాన్సిస్కోలో పనుల కోసం వెతుకుతూ ఉన్న చైనీయులనూ రంగంలోకి దించారు. లైను పూర్తయ్యే లోపల వందల చైనా కార్మికులు చనిపోయారు. 90 శాతం మంది చైనా కార్మికులు రైల్వేలైను నిర్మాణంలో పాల్గొంటే అమెరికన్ల సంఖ్య 10 శాతానికి మించలేదు. 1869 మే 10 నాటికి లైను పూర్తయింది. ఆ సందర్భంగా ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకల ఫోటోల్లో ఒక్క చైనా కార్మికుడు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అంతటి చిన్నచూపు, ఏహ్యత ఆనాడు ఉండేవి. ఏళ్లపాటు పనిచేసినందుకు తమకు పౌరసత్వం కల్పించాలని కోరారు. దానికి ససేమిరా అనటమే కాదు మొత్తంగా చైనీయులను అమెరికాలోకి అడుగుపెట్టకుండా 1882లో 'చైనీస్ ఎక్స్‌క్లూజన్ యాక్ట్'ను తీసుకువచ్చారు. 1902లో వాళ్ల పౌరసత్వాలనూ రద్దుచేశారు. కాలిఫోర్నియాలో అయితే 1882 కంటే ముందే చైనీయులకు ఉన్న ఓటుహక్కునూ రద్దుచేశారు. 1917లో మొత్తంగా ఆసియాదేశాల నుంచే ప్రజలు రాకుండా నిషేధం విధించారు. ఆ తర్వాత 1924లో తీసుకువచ్చిన వలసల చట్టం దేశాలు, జాతుల వారీ కోటాలను ప్రవేశపెట్టి ఆంక్షలను మరింతగా పెంచింది.

# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం !



మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం.

# రాహుల్‌పై 'అర్బన్ నక్సల్' అస్త్రం!



పార్లమెంటు శీతాకాల సమావేశాలలో రాజ్యాంగంపై చర్చ ఒక వికృతమైన కలహంగా మారింది. పాలక, ప్రతిపక్ష సభ్యుల జరిగిన పొట్లాటలో కొంత మంది ఎంపీలు శారీరకంగా గాయపడ్డారు. ఈ శోచనీయ పరిణామానికి ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీయే కారణమని పాలక పక్ష ఎంపీలు తీవ్రంగా ఆరోపించారు. సభలో చోటుచేసుకున్న ఈ ద్వంద్వ యుద్ధాన్ని 2001లో పార్లమెంటుపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద బృందాల దాడిగా బీజేపీ ఎంపీ ఒకరు అభివర్ణించారు! ప్రతిపక్ష సభ్యులు 'అర్బన్ నక్సల్స్'గా సభలోకి ప్రవేశించారని కూడా ఆ ఎంపీ ఆరోపించారు.రాహుల్‌గాంధీని ఒక 'అర్బన్ నక్సల్'గా చిత్రించే ప్రయత్నాలు గత కొంత కాలంగా జరుగుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, సామాజిక న్యాయం, కుల గణన, జాతీయ సంపద పునః పంపిణీ తదితర అంశాలపై రాహుల్ ఉపన్యాసాలను 'నక్సలైట్ అజెండా'గా పాలక పక్షం పదే పదే అభివర్ణించింది. ఇటీవలి శాసనసభ ఎన్నికల సందర్భంగా కూడా రాహుల్‌పై అటువంటి విమర్శలనే తీవ్రంగా గుప్పించారు. మహారాష్ట్ర, హర్యానా శాసనసభ ఎన్నికలలో విజయం సాధించడం బీజేపీకి తప్పనిసరి అయింది. ఆ అనివార్యతకు రాజకీయ, ఆర్థిక కారణాలు రెండూ ఉన్నాయి. అవి: సార్వత్రిక ఎన్నికలలో కోల్పోయిన సీట్లను మళ్లీ స్వాయత్తం చేసుకోవడంబీ ముంబై, గుర్గావ్ ఆర్థిక వ్యవస్థలపై నియంత్రణ సాధించడం 2004లో రాహుల్‌గాంధీ రాజకీయాలలోకి ప్రవేశించిన నాటి నుంచి ఆయనను రాజకీయంగా అంతమొందించడానికి బీజేపీ నాయకులు శతథా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అప్పట్లో ఆయన్ను 'పప్పు' అని అపహసిస్తుండేవారు. ఆయనొక అపరిణత యువకుడు అని, పరిణత నాయకుడుగా ఎట్టి పరిస్థితులలోను ఎదగలేరని వారు తరచు ఎద్దేవా చేస్తుండేవారు. రాహుల్ గురించిన ఈ కథనాన్ని బీజేపీ, దాని మాతృసంస్థ, సోదర సంస్థలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో విజయవంతమయ్యాయి. ఆ ప్రచారం ఎంత ప్రభావశీలంగా ఉన్నదంటే కాంగ్రెస్ పార్టీ ద్వితీయ స్థాయి నాయకులు సైతం దానిని దాదాపుగా విశ్వసించడం జరిగింది!భారత్ జోడో యాత్ర (కన్యాకుమారి నుంచి శ్రీనగర్ దాకా), న్యాయ్ యాత్ర (మణిపూర్ నుంచి ముంబై దాకా) నిర్వహించేందుకు రాహుల్ నిర్ణయించుకోవడం పలువురిని విస్మయపరిచింది. అదొక సాహసోపేత నిర్ణయం, సందేహం లేదు. ఆ యాత్రలలో రాహుల్ దేశ వ్యాప్తంగా పర్యటించడంతో పాటు ప్రజలను విస్తృతంగా కలుసుకున్నారు. వారితో సంభాషించారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కూలంకషంగా తెలుసుకున్నారు. దీనితో పాటు మీడియా ప్రతినిధులు, మేధావి వర్గాలతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఈ ఉభయ యాత్రలతో అశేష ప్రజలకు రాహుల్ సన్నిహితమయ్యారు. ఈ పరిణామం అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ నాయకులు ఇరువురినీ అమితంగా విస్మయపరిచింది. న్యాయ్ యాత్రతో తన ప్రజాకర్షణ శక్తిని రాహుల్ ఇతోధికంగా పెంచుకున్నారు. రాహుల్‌లో వచ్చిన ఈ పరివర్తన బీజేపీని ఎందుకు కలవరపరిచింది? కాంగ్రెస్‌ను తన ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీ పరిగణిస్తోంది. న్యూఢిల్లీలో అధికారానికి తనతో పోటీపడగల సమ ఉజ్జీ అని కూడా భావిస్తోంది. కాంగ్రెస్ అఖిల భారత రాజకీయ పక్షమని, ఆసేతు హిమాచలం ఆ పార్టీకి సంస్థాగత బలం ఉన్నదని బీజేపీకి బాగా తెలుసు. ఏ ప్రాంతీయ పార్టీ కూడా కాంగ్రెస్ మాదిరిగా తనతో పోటీకి రాలేదన్నది బీజేపీ భరోసా. కాంగ్రెస్ మనుగడకు ఆలంబన గాంధీ కుటుంబ నాయకత్వమన్న వాస్తవం కూడా బీజేపీకి బాగా తెలుసు. కాంగ్రెస్‌కు గాంధీ కుటుంబ నాయకత్వం లేకుండా చేస్తే ఆ పార్టీని ఉనికిలో లేకుండా రూపుమాపడం సులువవుతుందని బీజేపీ విశ్వసిస్తోంది. గాంధీల వలే దేశవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకోగల నాయకులు మరెవ్వరూ కాంగ్రెస్‌కు లేరు అన్నది బీజేపీ సునిశ్చిత భావన. గాంధీ కుటుంబేతర వ్యక్తులు ఎవరినీ జాతీయ స్థాయిలో నాయకులుగా రూపొందించుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ స్వతస్సిద్ధ బలహీనత. కాంగ్రెస్ జాతీయ నాయకత్వంలో గాంధీ కుటుంబాన్ని లేకుండా చేసినప్పుడు మాత్రమే బీజేపీ తిరుగులేని సంపూర్ణ జాతీయ పార్టీగా ఆవిర్భవించగలదు. కాంగ్రెస్ ప్రాభవ ప్రాబల్యాలను పూర్తిగా అణచివేయడం బీజేపీకి అనివార్యమయింది. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నంతవరకు ప్రాంతీయ పార్టీలను తనకు అనుకూల పరచుకోవడంలో సఫలమయింది. బీజేపీని సైద్ధాంతికంగా వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీలు చాలా చాలా తక్కువ. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఇండియా కూటమిలోని అనేక పార్టీలు సైతం తమకుతాముగా కాంగ్రెస్‌కు దూరం జరుగుతున్నాయి. ఎన్నికలలో పరాజయాలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని అవి గట్టిగా విశ్వసించడం వల్లే ఇండియా కూటమి విచ్ఛిన్నమయిపోయే దుస్థితి దాపురిల్లింది. అయినప్పటికీ గత వేసవిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ ఒక ప్రధాన శక్తిగా ప్రభవించడం బీజేపీని గందరగోళ పరుస్తోంది. ముఖ్యంగా ఆయన ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయం, సంపద పునఃపంపిణీ అజెండాలకు సమాజంలోని అట్టడుగు వర్గాల వారి నుంచి అపురూపమైన ప్రతిస్పందన లభిస్తోంది. ఇది బీజేపీని వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో అస్థిరత్వం పాలు చేసే ప్రమాదం ఎంతైనా ఉన్నది. ఈ వాస్తవాన్ని గుర్తించిన బీజేపీ రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా 'అర్బన్ నక్సల్' కథనాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ఆయన నాయకత్వాన్ని అపఖ్యాతి పాలు చేసేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తోంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములకు సన్మానం.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,జనవరి 13
రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ లను చేనేత శాలువలతో సత్కరించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం గుండా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నానంతరం భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి పల్లకి సేవతో ఆలయానికి వెళ్లిన భక్తులు వంశపారం పర్య అర్చక స్వాములను సత్కరించి ఆశీర్వాదం పొందారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గంగుల వెంకటరాజీ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రామన్నపేట జనవరి 13
మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.మండలంలోని ఉన్న రైతులు నిరుపేదలు వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెలుస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది మన ఎమ్మెల్యే వేముల వీరేశం సంకల్పం అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, ప్రజలందరూ సంతోషంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు.

## ప్రశాంత్ చంద్రగిరి కి నేషనల్ ప్రీమియం అవార్డు అందజేత




ప్రజా స్వేచ్ఛ ఆత్మకూర్ ఎం మండలం ప్రతినిధి మేడి శ్రీనివాస్
జనవరి 12 ఆత్మకూర్ ఎం హైదరాబాద్ నందు బొగ్గులకుంట సరస్వత పరిషత్ ఆడిటోరియం లో జరిగిన నేషనల్ ప్రీమియం అవార్డు 2025 బెస్ట్ సాంగ్ రైటర్ గా ఎంపికయ్యారు ఈ అవార్డు హైకోర్టు జడ్జి చంద్రకుమార్ మరియు జబర్దస్త్ కమెడియన్ షేకింగ్ శేషు గారి చేతులమీదుగా అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రీమియం అవార్డు ఫౌండర్ పరిపెల్లి రవి శ్రీ గౌరీ శ్రీ పాల్గొన్నారు అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ ఈ యొక్క అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది ఇంకా ముమ్ముందు కూడ మరెన్నో సమాజానికి ఉపయోగపడే మంచి గీతాలు రాసి పాడత అని మరియు సేవ గుణాన్ని అలవర్చుకొని నాల కొత్త గా వచ్చే వారి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రశాంత్ చంద్రగిరి ని పలువురు అభినందించారు

## కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజా స్వేచ్ఛ ఆత్మకూర్ ఎం మండలం ప్రతినిధి మేడి శ్రీనివాస్
ఆత్మకూరు మండలం పల్లేర్ల గ్రామంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తాలిఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి సింగల్ విండో తండ నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామా నల్లారెడ్డి వార్డు మెంబర్ సోలిపురం నరసింహారెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నబోయిన రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంటి పెల్లి సూరయ్య లోడి మచ్చ గిరి సాయిని అశోక్ అంబోజు స్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి లోడి నరేష్ మేడి స్వామి గుండెబోయిన నవీన్ లోడి రాజు ఎస్కే జావిద్ వస్పరి కిరణ్ కన్నబోయిన మచ్చ గిరి వస్తుపుల నవీన్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం

### -కళ్యాణంలో పాల్గొన్న సోలిపురం వెంకట్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ జనవరి 13 వలిగొండ ( ప్రతినిధి)
మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు పూజా కార్యక్రమాలు అనంతరం చక్కని వేదికపై గోదారంగనాయకులను వేయించింపజేసి అర్చకులు సేనాపతివెంకటరమణచార్యులు విశ్వసేన భరద్వాజ చార్యులు.గణపతిపూజ. పుణ్యాహవచనం. కంకణ ధారణ మాంగల్య ధారణ తలంబ్రాలు ఘట్టాలు, ఆధ్యాత్మిక పరంగా నిర్వహించి మంగళ హారతులు సమర్పించారు ఈ గోదాదేవి కళ్యాణం యొక్క విశిష్టత ఏమిటి గోదాదేవి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏ విధంగా ఆరాధించేవారు ఇలా తదితర చరిత్ర అక్కడికి వచ్చిన భక్తులందరికీ అర్చకులు అనుగ్రహ భాషణ చేశారు అనంతరం గుడి నిర్మాణదాత సోలిపురం వెంకట్ రెడ్డి భాగ్యరేఖ దంపతులు కళ్యాణంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు వచ్చిన భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు తీసుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సోలిపురం ఉపేందర్ రెడ్డి సోలిపురం నారాయణరెడ్డి మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు వ్యాపారవేత బెలిదే లక్ష్మీ నరసయ్య దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత





### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### -ఘనంగా ముగిసిన ముగ్గుల పోటీలు
### -పటాన్ చేరు మైనారిటీ లీడర్ ఎం డి అబిద్ బిన్ ఆధ్వర్యంలో గంగా జమున తహజీబ్ కి నిదర్శనం ఎండి అబిద్ బిన్

పటాన్చెరు ప్రజా స్వేచ్ఛ
ముగ్గులకు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం పటాన్ చేరు మండల పరిధిలోని ముత్తంగి సాయి ప్రియ కాలనీలోపటాన్ చేరు మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి అబిద్ బిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండి అబిద్ బిన్ తన సొంత డబ్బులతో ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలో చేయడం ఎంతో సంతోషకరం అని తెలిపారు ఎండి అబిద్ బిన్ గంగా జమునా తహజీబ్ కి నిదర్శనం అని తెలిపారు అలాగే సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతిగా రిఫ్రిజిరేటర్ రెండో బహుమతిగా వాషింగ్ మెషిన్ మూడో బహుమతిగా రైస్ కుక్కర్ ఫోర్త్ ఫిఫ్త్ బహుమతిగా 1500 ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది మిగతా 126 మంది మహిళలకు కూడా టిఫిన్ బాక్స్ బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మైనారిటీ లీడర్ మేరాజ్ ఖాన్ రామకృష్ణ, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## శ్రీ గిరి శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మెట్టు బాల్ రెడ్డి దంపతులు



ప్రజా స్వేచ్ఛ జనవరి 13 పోచారం మున్సిపాలిటీ
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్షిప్ లో కొలువైయున్న శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం రోజు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి లీల దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి శ్రీ గిరి శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రజలందరినీ చల్లగా ఉండే విధంగా చూడాలని ఆ దేవుని కోరుకున్నానని ప్రజలందరూ ఆనందంగా భోగి, సంక్రాంతి కనుమ పండుగలను, జరుపుకోవాలని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్,సెక్రెటరీ నవీన్, జెయింట్ సెక్రెటరీ కేవీఎల్ నరసింహారావు, కోశాధికారి సాయికుమార్, మెంబర్స్ రామకృష్ణ, అభిలాష్ రాజేశ్వరి భవాని సుజాత వైదేహి భక్తులు తదితరులు పాల్గొన్నారు




తెలుగు రాష్ట్ర ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన సీఎంలు చంద్రబాబు నాయుడు,రేవంత్ రెడ్డి.

పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు,మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని,పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్న ముఖ్యమంత్రులు. ఈ బోగి పండుగ, భోగభాగ్యాలతో పాటుగా మీ జీవితంలో కొత్త వెలుగు నింపాలని కోరుకుంటూ.. మీకు...మీ కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు భోగి పండుగ శుభాకాంక్షలు

మీ
తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



-రోడ్డు భద్రత...ప్రతి ఒక్కరి బాధ్యత
- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీను, ఎస్ఐ నీరేష్

**చేర్యాల:ప్రజా స్వేచ్ఛ** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పిస్తూ వాహనాదారులతో కలిసి పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ..రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు



**గుర్రంపోడు జనవరి 13: ప్రజా స్వేచ్ఛ** గుర్రంపోడు మండలంలోని చామలేడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు అన్నెపర్తి రాధాకృష్ణ శర్మ (సైంటిస్ట్) జ్ఞాపకార్థం వారి సోదరుడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి శివాజీ శర్మ సోమవారం చామలేడులో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాజీ శర్మ మాట్లాడుతూ వారి అన్నయ్య కీర్తిశేషులు అన్నేపర్తి రాధాకృష్ణశర్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం గ్రామస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చామలేడు గ్రామస్తులు, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

-మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్



**ఇల్లందు జనవరి 13: ప్రజా స్వేచ్ఛ** మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రతి కుటుంబ సుఖసంతోషాలతోని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఆరుకాలం రైతులు కష్టించి శ్రమించిన ధాన్యం ఇంటికి చేరడంతో సంక్రాంతి పండుగ మొదలవుతుందని, భోగభాగ్యాలు తెచ్చే భోగితో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, సకల సుఖాలు ఆయురారోగ్యాలు ప్రసాదించే సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు. అందరూ క్షేమంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రజలందరి జీవితాల్లోకి నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్టుగా హరి ప్రియ తెలియజేశారు


# గౌతమ్ పూర్ లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**కొత్తగూడెం జనవరి 13: ప్రజా స్వేచ్ఛ** గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీలో సంక్రాంతి పండగ సందర్భంగా సోప్పరి క్రాంతి 8 ఇంక్లైన్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తీరొక్క ముగ్గులతో పండగ వాతావరణం ఉట్టిపడేలా బొడ్డెమ్మలు, చెరుకు గడలు, రేగిపళ్ళతో, హరిదాసు బొమ్మలతో భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ నినాదాలతో ముగ్గులు వేయడం జరిగింది. ఒకరికి ఒకరు పోటీపడుతూ ఈ యొక్క ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన వారు ముగ్గులను క్షుణ్ణంగా పర్యవేక్షించి ఒకటవ రెండవ మూడవ నాల్గవ బహుమతులను న్యాయ నిర్ణేతలు ప్రకటించడం జరిగినది. మొదటి బహుమతి వచ్చినవారు జై.లావణ్య బహుమతి గ్రైండర్, రెండవ బహుమతి ఎస్.ప్రియాంక సీలింగ్ ఫ్యాన్, మూడవ బహుమతి పి.కవిత టేబుల్ ఫ్యాన్, నాలుగవ బహుమతి బి.రేణుక 500 రూపాయల నగదు తో పాటు కన్సలేషన్ ప్రైస్ అందజేయడం జరిగింది. వీటితోపాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా మునిలా సింగరేణి సేవా సమితి సభ్యులు బీసీ సంఘం జిల్లా సెక్రెటరీ, సింగరేణి సేవా సమితి సెక్రటరీ అనిత, ఆదిలక్ష్మి చైతన్య భారత్ స్కూల్ ప్రిన్సిపాల్, గౌతమ్ పూర్ మాజీ ఉపసర్పంచ్ స్రవంతి, మాజీ వార్డు నెంబర్ పద్దం విజయ. ఈ కార్యక్రమంలో మెరుగు చలం, బడే రమేష్, పొన్నగంటి రాజు, గూడెల్లి యాకయ్య, బండి భాస్కర్, బల్లా లక్ష్మణ్, శనగరపు శీను, మాచర్ల మహేష్, తాతపూడి అనిల్, కదలి అఖిల్, కోళ్ల హరీష్, రతన్లాల్ పాసి, స్వప్న, సిరివేరి రంజిత్ కుమార్, తంబళ్ల జీవన్, పద్దం శ్రీను, దొంగల వంశీ, దొమ్మేటి లోకేష్, నేమిళ్ల రాకేష్, నవ తేజ, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫతేపురం గ్రామ యూత్ అధ్యక్షులుగా మచ్చ మహేష్.



**నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ** నేరేడుచర్ల మండల పరిధిలోని ఫతేపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనతం చిన్న వెంకటరెడ్డి ఆదేశానుసారం ఫతేపురం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులుగా మచ్చ మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మండల యూత్ అధ్యక్షులు ఎస్.కె ఇంతియాక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. యూత్ ప్రధాన కార్యదర్శిగా చిత్రం వెంకటేష్ మరియు గౌరవ అధ్యక్షులుగా కొనిగంటి సోమిరెడ్డి , మచ్చ శ్రీనివాస్ , కొప్పుల మల్లారెడ్డి లను నియమించగా ఉపాధ్యక్షులు దార వెంకటేష్ , కార్యదర్శి మచ్చ కరుణాకర్ , మరియు యూత్ మెంబర్స్ వెంకట్ రెడ్డి , రామ్ రెడ్డి , రవి , ఉపేందర్ , అంజి , కోటయ్య , రాంబాబు , మధు , సాయి , సతీష్ యుగంధర్ యేసు , విజయ్ లు ఈ కార్యక్రమంలో వీరబాబు , గంట సైదులు , తదితరులు పాల్గొన్నారు.

# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

-పండుగలు ప్రజల మధ్య స్నేహాన్ని పెంపొందించాలి
-మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**కొత్తగూడెం జనవరి 13: ప్రజా స్వేచ్ఛ** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డలో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభం సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బందం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, బరిగెల సంపూర్ణ, పెయ్యాల రంగారావు, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కుబ్య తండాలో ఘనంగా మత్రల్ పండుగ వేడుకలు

**మాడుగుల, జనవరి 13ప్రజా స్వేచ్ఛ** కుబ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో మత్రల్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు పండుగ సందర్భంగా భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సాంప్రదాయ భజనలు, పాటలు, నృత్యాలు నిర్వహించి పండుగ ఉత్సవాలను మరింత సంతోషపరిచారు. పండుగ సందర్భంగా గ్రామంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ గ్రామ సమైక్యతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్రారం నాయక్, నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ గొప్ప పూజారి, దవురు చంద్య, బిక్క సోమ్ల, సురేష్, శ్రీను, రవి కుమార్, మదుల్ హిర, మదు హన్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు గోవింద్ సింగ్ మహారాజ్ జయంతి వేడుకలు



**కడ్తాల్, జనవరి 13(ప్రజా స్వేచ్ఛ**
కడ్తాల్ మండలం గోవిందా పెళ్లి తండాలో గురు గోవింద్ సింగ్ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గౌలిగూడకు చెందిన ప్రధాన్ ఇందర్ సింగ్, జంపాల్ సింగ్ మరియు రవీందర్ నాయక్ (మాజీ ఎమ్మెల్యే) తదితర భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కేతవత్తు బాల్య బాబూజీ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు మహారాజ్ ఆశీర్వాదాలను పొందేందుకు ఉత్సాహంగా నిలబడ్డారు. వేడుకలు భక్తుల హృదయాలను ఆనందపరిచాయి మరియు భక్తి పూర్వకంగా సాగాయి.

# వృద్ధులకు సంక్రాంతి కానుక

– వృద్ధులకు మెరుగైన వైద్యం స్థానిక వార్డులోనే కల్పిస్తాం
–కౌన్సిలర్ వెంకటేశ్వర్లు





**వనపర్తి, జనవరి 13ప్రజా స్వేచ్ఛ** నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా వనపర్తి పట్టణము 21 వ వార్డు స్థానిక కౌన్సిలర్బి వెంకటేశ్వర్లు పలువురు వృద్ధ దంపతులకు సంక్రాంతి కానుకగా కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ స్థానిక 21వ వార్డులో ఉండే వృద్ధులు అందరికీ మెరుగైన వైద్యంకొరకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు స్థానిక వార్డులోని వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు, నేడు యువత వృద్ధ తల్లిదండ్రులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఆయన అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులకు ఆసరాగా పింఛన్ క్రమం తప్పకుండా ఇస్తున్నామని, వైద్యశాలలో కూడా వృద్ధులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని ఆయన అన్నారు, వనపర్తి పట్టణ ప్రజలకు ఈ సంక్రాంతి అష్టైశ్వర్యాలను, సంతోషాలను ఇవ్వాలని అందరికీ మంచి జరగాలని పట్టణ ప్రజలకు ముఖ్యంగా 21 వ వార్డు ప్రజలకి ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం

ప్రత్యేక ఆకర్షణగా గోదాదేవి అలంకరణతో చిన్నారి ఒగ్గు గాయత్రీ




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 13 ప్రజా స్వేచ్ఛ**
షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చక బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా గోదాదేవి అలంకరణగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సభ్యులు ఒగ్గు కిషోర్ కుమార్తె ఒగ్గు గాయత్రీ గోదాదేవి అలంకరణలో భక్తులను అలరించడం విశేషం. శ్రీ గోదారగణ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు.

# మంగళపల్లి గ్రామంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్



**ఆమనగల్లు, జనవరి 13(ప్రజా స్వేచ్ఛ**
మంగళపల్లి గ్రామంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు క్రికెట్ జట్టులకు టీ షర్టు అందజేశారు. ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఎల్లప్పుడూ విద్య, వైద్యం మరియు క్రీడలను ప్రోత్సహించే కార్యకలాపాలు చేపడుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్ కుమార్, కోఆర్డినేటర్స్ కొప్పు మహేష్, దుబ్బల భాస్కర్, సింగపాకుల కుమార్ రాము, కొప్పు శ్రీశైలం, నరసింహ బాలరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. కొప్పు మహేష్ నేతృత్వంలో టీ షర్టు పంపిణీ చేయడంతో టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆర్.ఎస్.పి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ క్రికెట్ ప్రియులను మరింత ఉత్సాహంతో నింపింది.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం



**తుక్కుగూడ, జనవరి 13ప్రజా స్వేచ్ఛ**
: శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి స్వయంభూ దేవస్థానంలో గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. భక్తుల హృదయాలను ఆనందపరిచిన ఈ కార్యక్రమం, ఆధ్యాత్మికతతో నిండిపోయి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. విష్ణు, కృష్ణ, రామాచారి, వజ్జా సురేష్ కుమార్ మరియు శర్మ ప్రదీప్ ఆధ్వర్యంలో కళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణం పూల తోరణాలతో, దీపాలతో అందంగా అలంకరించబడింది. గోదా దేవి మరియు రంగనాథ స్వామివారి కళ్యాణం సంప్రదాయ పద్ధతిలో పూర్తయ్యింది. కార్యక్రమ నిర్వహణ అనువంశిక ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు మరియు శేషం శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో జరిగింది. వారి నిష్ఠ, సేవ భక్తులను ఆకట్టుకుని, ఆలయ మహిమను మరింత పెంచాయి. ఈ పవిత్ర వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి కళ్యాణాన్ని సాక్షాత్కరించి, ప్రసాదాన్ని స్వీకరించిన భక్తుల హర్షం వినిపించింది. వేడుకలో పాల్గొన్న వారందరూ స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆలయ సాంప్రదాయాలకు, భక్తి భావనలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఉత్సవం భక్తులందరికీ మానసిక శాంతిని, ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రసాదించింది. ఆలయ నిర్వహణా కమిటీ, అనువంశిక ధర్మకర్తలు, మరియు ఉత్సవ నిర్వాహకుల కృషి ఈ వేడుకలను మరింత విశేషంగా మలిచింది.

# ముగిసిన హెచ్ పి ఎల్ క్రికెట్ పోటీలు



**గోపాల్ పేట, జనవరి 13(ప్రజా స్వేచ్ఛ**
గోపాల్ పేటమండల కేంద్రంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. గత మూడు రోజులుగా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ పోటీలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్, హనుమండ్ల గడ్డ లయన్స్ టీం లు తలపడగా బెంగాల్ టైగర్ టీమ్ ఘన విజయం సాధించి మొదటి స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో హనుమండ్ల గడ్డ లయన్స్ టీం,తృతీయ స్థానంలో హనుమాన్ల గడ్డ గేమ్ చేంజర్స్ నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 15వేల రూపాయల నగదు బహుమతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, సంగనమోని బాలయ్య,కొంకలి వెంకటేష్, కేతపల్లి వెంకటేష్, నాగ శేష ల ద్వారా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువజన నాయకుడు మండ్ల సురేందర్ ఐదువేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమండ్ల గడ్డ కాలనీ వాసులు శివకృష్ణ, శేఖర్, శరత్ బాబు,మండ్ల ఆంజనేయులు,ప్రేమ్ కుమార్, బాబు, శివుడు ,శ్రీశైలం, చందు, శివకుమార్, బుచ్చన్న, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్యర్యంలో విద్యార్థులకు బెల్టుల ప్రదానం

–ముఖ్య అతిథులు గా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం






**షాద్ నగర్, జనవరి 13ప్రజా స్వేచ్ఛ**
ప్రతి విద్యార్థిని విద్యార్థులు శారీరకంగా పటిష్టంగా ఉండాలంటే చదువుతో పాటు వ్యాయామ విద్యలు అవసరమని, వ్యాయామం చేయడం ద్వారా శరీరం దృడంగా తయారవుతుందని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ పులిందర్ రెడ్డి, బాలరాజ్ మాస్టర్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం హాజరై కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు విద్యార్థులు అతిథుల ముందు కుంగ్ ఫు విద్యను ప్రదర్శించి అశ్చర్యపరిచారు.కుంగ్ ఫు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అహుతులను ఆకట్టుకున్నారు.ఈ బెల్టుల ప్రదానం కార్యక్రమం లో రవీందర్ రెడ్డి, హారికంత్ రెడ్డి, కీర్తన రెడ్డి, అహ్మద్, దేవేందర్, శివ, ఆర్తి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మేల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్, జనవరి 13ప్రజా స్వేచ్ఛ**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మేల్విన్ జోన్స్ 146వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆయన సేవలను స్మరించుకున్నారు. లయన్స్ క్లబ్, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 220 దేశాలలో సేవలందిస్తున్న గొప్ప నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌గా పేరుగాంచింది.
ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని కుల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 మంది వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సమాజ సేవకుడు పి. కృష్ణారెడ్డి మరియు లయన్ బండెల రాంచంద్రారెడ్డి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్ బండెల రాంచంద్రారెడ్డి జిల్లా చైర్మన్, లయన్ వి. సంపత్ కుమార్ మరియు కురుమిద్ద గ్రామానికి చెందిన పి. కృష్ణారెడ్డి, సిహెచ్. బాలరాజ్ లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుబ్యా తండాలో ఘనంగా మత్రల్ పండుగ వేడుకలు



**మాడుగుల, జనవరి 13ప్రజా స్వేచ్ఛ**
కుబ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో మత్రల్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు పండుగ సందర్భంగా భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సాంప్రదాయ భజనలు, పాటలు, నృత్యాలు నిర్వహించి పండుగ ఉత్సవాలను మరింత సంతోషపరిచారు. పండుగ సందర్భంగా గ్రామంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ గ్రామ సమైక్యతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్రారం నాయక్, నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ గొప్ప పూజారి, దవురు చంద్య, బిక్క సోమ్లు, సురేష్, శ్రీను, రవి కుమార్, మదుల్ హిర, మదు హన్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతితో తెలంగాణకు నూతన క్రాంతి..!

### - ప్రజలు కోరుకున్న అభివృద్ధిని చేసి చూపిస్తా

### - షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 13 ప్రజా స్వేచ్ఛ :** తెలంగాణలో పేద ప్రజల సంక్షేమం కోసమే అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నేటి సంక్రాంతి తెలంగాణ రాష్ట్రానికి నూతన క్రాంతి చేకూర్చబోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకొని ఈ సంక్రాంతికి నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వబోతుందని ప్రకటించారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వానికి ఎమ్మెల్యే శంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని, భూభారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి తొలగించబడుతుందని రైతు భరోసా పథకం జనవరి 26 నుండి అమలు చేయబడుతుందని అన్నారు. డిబిటి పద్ధతిలో సాయం చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్లు పథకం అమలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం బాధ్యులుగా ఉంటారని వివరించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుదలగా ఒక్కో విడుదలకు రూ.6 వేల చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు ఈ పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం దీనికి అర్హత సాధిస్తుందని అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కింద 2023 నుండి 2024 సంవత్సరానికి కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని ముసాయిదా అర్హుల జాబితాను పంచాయతీ లేదా గ్రామాల వారీగా జిల్లాలకు అందజేయడం జరుగుతుందన్నారు. దీనికోసం ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ముసాయిదా జాబితాను గ్రామసభలో ప్రదర్శించడం చదివి వినిపించి ఆమోదించి తుది జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ గ్రామ సభలో అభ్యంతరాలు వస్తే ఎంపీడీవో వాటిని స్వీకరించి పరిశీలించి పది రోజులలో తగిన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే ప్రక్రియలు అర్హత గల ప్రజలను గుర్తించడం జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న నిరుపేదలకు నిర్మాణ స్థలం ఉండాలని ఇల్లు లేని వారు గుడిసెలు మట్టి గోడలు, రేకుల ఇల్లు పెంకుటిల్లు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం కలవారికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. ఇందులో యువ వితంతువులు భూమి లేని వ్యవసాయ కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు వికలాంగులకు ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కొత్త ఆహార భద్రత కార్డుల జారికి సంబంధించిన విధివిధానాలను రూపొందించిందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. కులగనన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్లకు కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపబడుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని అన్నారు. జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ముసైద జాబితాను గ్రామసభ మరియు వార్డు సభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక్క ఆహార భద్రత రేషన్ కార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటారని ఆహార భద్రత కార్డులలో సభ్యుల చేర్పులు తొలగింపులు ఉంటాయని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా మూడు ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి పెచ్చుమెరిగిపోయిందని మీడియా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే శంకర్ స్పందించారు. గత ప్రభుత్వం నాటి ఆనవాళ్ళతో ఇంకా అక్కడక్కడ కొన్ని ముదురు కేసులు మిగిలిపోయాయని అలాంటి వారి పరిస్థితి తనకు తెలుసని సంక్రాంతి తర్వాత సదరు ప్రభుత్వ శాఖల అధికారులను పిలిపించి మాట్లాడతానని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. ముఖ్యంగా షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో పిచ్చుమిళుతున్న అవినీతి పట్ల ఎమ్మెల్యే శంకర్ తన దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రజలను లంచాల కోసం పట్టిపీడించి తింటే ఊరుకునే ప్రసక్తే లేదని తన మార్క్ పాలన ఏమిటో చూపిస్తాను అని హెచ్చరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కొన్ని ప్రభుత్వ రెవెన్యూ శాఖలతో పాటు కొన్ని పోలీస్ స్టేషన్లో మితిమీరిన అవినీతి ప్రజల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు తదితర భాగోతాలు దృష్టికి వస్తున్నాయని, ఇలాంటివి సహించబోనని అన్నారు. కొందరు అధికారులు ఏకంగా దుకాణాలే తెరిచిన అంశాలు కూడా ఎమ్మెల్యే దృష్టికి ఈ మీడియా సమావేశంలో వచ్చాయి. అలాంటివారిని ఉపేక్షించబోనని అక్కడక్కడ కొంతమంది ముదురులు ఉన్నారని ఏం చేయాలో తనకు బాగా తెలుసు అని తన మార్క్ పాలన త్వరలోనే మొదలవబోతుందని అన్నారు. తన కార్యకర్తలు తప్పు చేస్తే కూడా తాను ఉపయోగించబోనని ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించబోనని అన్నారు. ప్రజలకు నష్టం కల్పిస్తూ వారిని పట్టిపీడిస్తున్న వారిపై నిఘా ఉంటుందని దీనికి త్వరలోనే ఒక పరిష్కారం కూడా ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇద్రిస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, డంగు శ్రీనివాస్ యాదవ్, పురుషోత్తం రెడ్డి, అగ్గనూర్ బస్వం, హుస్సేన్, ముబారక్ అలీ ఖాన్, ఈదులపల్లి రాజు, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం



### -ప్రత్యేక ఆకర్షణగా గోదాదేవి అలంకరణతో చిన్నారి ఒగ్గు గాయత్రీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 13 ప్రజా స్వేచ్ఛ** షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చక బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా గోదాదేవి అలంకరణగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సభ్యులు ఒగ్గు కిషోర్ కుమార్తె ఒగ్గు గాయత్రీ గోదాదేవి అలంకరణలో భక్తులను అలరించడం విశేషం. శ్రీ గోదారగణ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు.



## మిత్రునికి అండగా నిలిచిన తోటి మిత్రులుఆర్థిక సహాయం రూ.20 వేలు అందజేత.



**ప్రజా స్వేచ్ఛ జనవరి 13 చెన్నారావుపేట** మిత్రునికి అండగా జాగృతి పాఠశాల మిత్రులుఅండగానిలిచారు. .చెన్నారావుపేట మండలంమండల కేంద్రానికి చెందిన యాట అజయ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్రులు అజయ్ ఇంటికీ చేరుకొని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మనో ధైర్యాన్ని కల్పించి తోటి మిత్రులు అందించిన రూ.20వేలను అందించారు.ఈ కార్యక్రమంలో కేంచ ప్రవీణ్ అన్న బీరేంద్ర పులిశెరు రాజేందర్ వల్ల వేణు పల్లకొండ తిరుపతి వైనాల రాజు గాదగోని రాజు రొడ్డ కుమారస్వామి ఉపాధ్యాయుల బృందం నుండి రమాదేవి రమేష్ యాదగిరి లు ఆర్థిక సాయం అందించారు

# కోడి పందెంరాయుళ్లకు పోలీస్ కౌన్సిలింగ్

### -వియం.బంజర ఎస్సై వెంకటేష్



**/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ప్రజా స్వేచ్ఛ** వియం.బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని వియం.బంజారా ఎస్సై వేంకటేశ్ అన్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నిర్వహించేందుకు వాహనాలలో పందెం కోళ్ళను తీసుకెళ్తున్న పందెం రాయుళ్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.వాహనాల తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించి తనిఖీలో పందెం కోళ్లను వాహనాలలో తరలిస్తున్న వారిని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఎక్కడ కూడా పందాలు నిర్వహించరాదని,నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో టాస్క్ ఫోర్స్,స్థానిక పోలీసు బృందాలు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వియం.బంజారా పరిధిలోని ముత్తగూడెం,కుప్పెనకునట్ల, కారాయిగూడెం,సత్తుపల్లి పరిధిలోని గంగారం, సాదాశివపేట,కిష్టారం,సిద్దిరాం, తుంబూరూ,వేంసూరు పరిధిలోని కందుకూరు,బీమవరం,దిద్దుపూడి ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.

## చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్చరిక



**కేసముద్రం,జనవరి 13, ప్రజా స్వేచ్ఛ**

చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపతంగులు ఎగురవేస్తారని దానిని దృష్టిలో ఉంచుకొని కొందరు చైనా మాంజాను ఉపయోగించడం వల్ల అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.అక్రమంగా చైనామంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## శివునికి నాగపడగ, గోముఖం బహుకరణ



**కేసముద్రం,జనవరి 13, ప్రజా స్వేచ్ఛ** కేసముద్రం మండలం లోని ఉప్పరపెల్లి గ్రామం లో ఉన్న శివరామ గిరి దేవాలయం లో ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి విశిష్టమైన రోజు సందర్భంగా శివుని కి అభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, లక్ష్మి, దంపతులు కుమార్తె మౌనశ్రీ, కుమారుడు శ్రీనేష్ రెడ్డి, కుటుంబం శివునికి నాగుపడగను బహు కరించడం జరిగింది, కోయగూరి యాకుబ్ రెడ్డి, నీరజ,దంపతులు శివునికి గోముఖం ను బహుకరించినారు ఈ పూజ లో బండారు దయాకర్, నూకల, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# బిజినెస్

# కొనుగోలుదారులకు 'పసిడి' షాక్..! హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..?

## మరింత క్షీణించిన రూపాయి విలువ



భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది.గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.

పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఐదో సెషన్‌లో ధరలు పెరిగాయి. సోమవారం మార్కెట్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ రూ.100 పెరిగి.. తులానికి రూ.80,660కి చేరింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రూ.1,660 వరకు వరకు పెరిగింది. ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రూపాయి బలహీనపడింది. దాంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాపై విధించి కొత్త ఆంక్షల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి. అలాగే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో చాలామంది మంది బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు.దీనికి తోడు వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండడంతో బంగారం ధర విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.73,550కి చేరింది.



24 క్యారెట్ల పసిడి రూ.80,220 మార్క్‌ని దాటింది. చెన్నైలో 22 క్యారెట్స్ పసిడి రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్స్ బంగారం రూ.80,070కి చేరింది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.80,070కి పెరిగింది. ఇక వెండి ధర సైతం భారీగా పెరిగింది. రూ.వెయ్యి పెరిగి.. కిలోకు రూ.1.02లక్షలు పలుకుతున్నది.

## ఉద్యోగులకు ఇన్ఫీ తీపి కబురు. ఫిబ్రవరిలో వేతనాల పెంపు..!

కొత్త ఏడాది దేశీయ ఐటీ దిగ్గజం 'ఇన్ఫోసిస్' తన ఉద్యోగులకు తీపి కబురు చెప్పనున్నట్లు తెలిసింది. అతి త్వరలో ఉద్యోగులకు వేతనాల పెంపును ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.వచ్చే నెల అంటే ఫిబ్రవరి నెల నుంచే వేతనాల పెంపును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన లెటర్స్ ఫిబ్రవరిలో ఉద్యోగుల చేతికి అందుతాయని సదరు వర్గాలు పేర్కొంటున్నాయి. వేతనాల పెంపు సమాచారం మొదట జాబ్ లెవల్ 5లోని ఉద్యోగులకు అందుతుందని తెలిసింది. జాబ్




లెవల్ 6 ఆపై ఉన్న వారికి మార్చిలో వేతనాల పెంపుకు సంబంధించిన లేఖలు అందనున్నాయని తెలుస్తోంది. అయితే జీతాల పెంపు వార్తలపై ఇన్ఫోసిస్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జేఎల్5లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సీనియర్ ఇంజినీర్లు, సిస్టం ఇంజినీర్లు, కన్సల్టెంట్లు ఉంటారు.

## ఈ సారి పాక్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పదు

### పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్


ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందే భారత జట్టును పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ హెచ్చరించాడు. ఈ సారి పాకిస్థాన్ జట్టు చేతిలో భారత్‌కు ఓటమి తప్పదని అభిప్రాయపడ్డాడు. ఇటీవల పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పాకిస్థాన్ మెరుగ్గా రాణిస్తుందని, వరుస విజయాలతో జోరు మీద ఉందని తెలిపాడు. మరోవైపు భారత్ పేలవ ప్రదర్శనతో చతికిలపడిందని, తీవ్ర ఒత్తిడిలో ఉందన్నాడు. ఈ క్రమంలోనే భారత్‌పై పాకిస్థాన్ పై చేయి సాధిస్తుందని అంచనా వేసాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మహమ్మద్ అమీర్ సంచలన బౌలింగ్‌తో భారత్ పతనాన్ని శాసించాడు. అయితే గత రెండేళ్లుగా ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ దారుణంగా విఫలమైంది. ఆసియా కప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023తో పాటు టీ20 ప్రపంచకప్ 2024ల్లో ఘోర పరాజయాలను చవిచూసింది. దాంతో ఆ జట్టులో తీవ్ర మార్పులు జరిగాయి. కెప్టెన్లు, కోచ్‌లు మారారు. ప్రస్తుతం పరిమిత ఓవర్లలో పాకిస్థాన్ జట్టును వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్ నడిపిస్తున్నాడు. అతను సారథ్య బాధ్యతలు చేపట్టిన తర్వాత పాక్ మళ్లీ విజయాల బాట పట్టింది. ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్ గెలిచిన పాక్.. సౌతాఫ్రికా పర్యటనలో మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్



స్వీప్ చేసింది. మరోవైపు గత మూడు నెలల్లో భారత్ ఘోర పరాజయాలను చవిచూసింది. శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్ కోల్పోవడంతో పాటు.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్టుల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. దాంతో టీమిండియాపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇదే అంశాన్ని ప్రస్తావించిన మహమ్మద్ అమీర్.. ప్రస్తుతం భారత్ తీవ్ర ఒత్తిడిలో ఉందని, పాకిస్థాన్‌కు కలిసొచ్చే అంశమని అభిప్రాయపడ్డాడు. 'ఇటీవల పాకిస్థాన్ అద్భుతంగా ఆడుతోంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలను వారి సొంతగడ్డపై ఓడించింది. ఇదే పాక్ బలాన్ని తెలియజేస్తోంది. ముఖ్యంగా ఓవర్‌సీస్ కండిషన్స్‌లో పాకిస్థాన్‌కు తిరుగులేదు. ఇటీవల పాకిస్థాన్ జట్టు ప్రదర్శనను పరిగణలోకి తీసుకుంటే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌పై పై చేయి సాధిస్తోందని అనిపిస్తోంది. అయితే మెగాటోర్నీల్లో టీమిండియానే ఎప్పటికీ నా ఫేవరేట్. కానీ ఈసారి టీమిండియా తీవ్ర ఒత్తిడిలో ఉంది. వరుస పరాజయాలతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా కూడా అందుబాటులోకి లేకపోతే భారత్ మరిన్ని కష్టాలను ఎదుర్కోనుంది. భారత్ తరఫున అతనే టాప్ బౌలర్. టీమిండియా పేస్ విభాగాన్ని ముందుండి నడిపించేవాడు. అతను లేకపోతే భారత బౌలింగ్ బలం 40-50 శాతం తగ్గనుంది.'అని మహమ్మద్ అమీర్ చెప్పుకొచ్చాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా అసాధారణ ప్రదర్శన కనబర్చిన విషయం తెలిసిందే. 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. విదేశాల్లో ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అయితే ఈ సిరీస్ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను నొప్పితో బాధపడ్డాడు. ప్రస్తుతం ఈ గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లకు అతను దూరంగా ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవ్వగా.. భారత్ -పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది.

## విరాట్ కోహ్లీకి అంబటి రాయుడు నచ్చలేదు: రాబిన్

హైదరాబాద్: మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ క్రికెట్ కెరీర్ ముందుగా ముగిసిపోవడానికి విరాట్ కోహ్లీయే కారణమంటూ ఇటీవలే వ్యాఖ్యానించిన మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప మరోసారి సంచలన కామెంట్స్ చేశాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు తన ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ఆటగాళ్లను జట్టులోకి ఎంపిక చేసుకునేవాడని ఆరోపించాడు. మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అంటే కోహ్లీకి నచ్చేది కాదని, అందుకే 2019 వన్డే ప్రపంచ కప్ భారత జట్టు నుంచి రాయుడిని తప్పించారని అన్నారు. విరాట్ కోహ్లీకి ఏ ఆటగాడైనా నచ్చకపోతే అతడు ఎవరైనా సరే మంచివాడు కానట్టేనని, అందుకు




అంబటి రాయుడే చక్కటి ఉదాహరణ అని ఉతప్ప తెలిపారు. "కెప్టెన్‌గా ఎవరికైనా ప్రాధాన్యతలు ఉంటాయి. ఈ విషయాన్ని నేను కూడా అంగీకరిస్తున్నాను. కానీ, ఇష్టాయిష్టాల ఆధారంగా ఒక ఆటగాడి అవకాశాలపై నీళ్లు చల్లకూడదు. రాయుడి వద్ద ప్రపంచ కప్ జెర్సీ, ప్రపంచ కప్ కిట్ బ్యాగ్ ఉన్నాయి. కాబట్టి, ప్రపంచ కప్‌లో ఆడతాననే అతడు భావించి ఉంటాడు. కానీ, దారులు మూసివేశారు. ఇలా చేయడం నా దృష్టిలో సబబు కాదు" అని ఉతప్ప అన్నాడు. హిందీ న్యూస్ మీడియా ప్లాట్‌ఫామ్ 'లల్లన్‌టాప్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశాడు.

# స్పోర్ట్స్

## కొత్త కెప్టెన్సీపై కోచ్, చీఫ్ సెలక్టర్ మధ్య విభేదాలు

### నూతన సారథి ఎవరనే విషయంపై తీవ్రంగా చర్చ



టీమిండియా కొత్త కెప్టెన్ ను ఎంపిక చేసే విషయంలో ప్రధాన హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ తర్వాత అతడి వారసుడిగా బుమ్రాకు పూర్తి స్థాయి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారని మొదట ప్రచారం సాగింది. కానీ తాజా రివ్యూ మీటింగ్ లో... బుమ్రా తరచుగా గాయలబారిన పడుతుండటం వల్ల అతడిని ఎంపిక చేసే విషయమై కొంతమంది విముఖత చూపారట. దీంతో అతడికి వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించాలని అనుకుంటున్నారట. ఈ క్రమంలోనే లాంగెస్ట్ ఫార్మాట్ లో కెప్టెన్ గా రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ పేర్లను పరిశీలిస్తున్నారని ప్రచారం మొదలైంది. అయితే ఇదే సమయంలో కెప్టెన్ ఎంపిక విషయమై అగార్కర్ రిషభ్ పంత్ పేరును సూచింగగా, గంభీర్ యంగ్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరును సూచించాడని తెలిసింది. ఇప్పుడు ఇదే అంశం అగార్కర్, గంభీర్ నేతృత్వంలోని సెలక్టర్స్, కోచింగ్ స్టాఫ్ మధ్య విభేదానికి దారీ తీసిందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టెస్ట్ కెప్టెన్సీతో పాటు వన్డే కెప్టెన్సీపై కూడా చర్చలు సాగుతున్నాయట. టీ20 కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ నే వన్డే కెప్టెన్ గా ఎంపిక చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయట. కానీ వన్డేల్లో సూర్యకుమార్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయట్లేదని, అందుకే సూర్యకు వన్డేల బాధ్యతను అప్పగించడం సరికాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం అందింది.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492